యోగా శిక్షకుడికి బంగారు పతకం

యోగా శిక్షకుడు రాధామనోహర్‌కు బంగారు పతకాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

వనస్థలిపురం, నవంబర్ 20 : యోగా శిక్షకుడు శ్రీదత్త రాధామనోహర్‌కు జాతీయ స్థాయిలో బంగారు పతకం లభించింది. ఇండియన్ యోగాసనా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనురాగ్ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఆయన పాల్గొని విజేతగా నిలిచారు. ఆదియోగి పరమేశ్వర యోగా ఫెడరేషన్ పక్షాన ఆయన పాల్గొనడం జరిగింది. వనస్థలిపురానికి చెందిన రాధామనోహర్ పతకం పొందడంతో పలువురు అభినందించారు.

వినికిడి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం, నవంబర్ 20 : వినికిడి, స్పీచ్ థెరఫీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ ఆడియాలజిస్ట్ టి.నాగకిరణ్ కోరారు. ఆధునిక సమాజంలో చాలా మందికి తమకు తెలియకుండానే వినికిడి లోపాలు ఏర్పడుతున్నాయన్నారు. అలాంటి వారందరూ పరీక్షలు నిర్వహించుకుని నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. తమ శిబిరంలో ఉచితంగా వినికిడి పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి సబ్సిడీపై వినికిడి పరికరాలు అందజేస్తామన్నారు. ఈ నెల 22 నుంచి 24 వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. పనామా డబుల్ రోడ్‌లోని హియర్‌వెల్ సంస్థ కేంద్రంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఈ పరీక్షలు కొనసాగుతున్నారు. పూర్తి వివరాలకు 9703235513, 998563 1926 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

బీసీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ (సీబీసీఎస్) మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 28నుంచి నిర్వహించనున్నట్టు చెప్పారు. పరీక్ష తేదీల వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు.

పనుల్లో అలసత్వం వద్దు

భవిష్యత్తు 30 ఏండ్ల అవసరాలు తీర్చేలా

ట్రంక్‌లైన్ల నిర్మాణాలు ఉండాలి

జలమండలి అధికారులతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

జలమండలి అధికారులతో చర్చిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 20 : రాబోయే భవిష్యత్తు 30 ఏండ్ల అవసరాలకు సరిపోయే విధంగా ట్రంక్ లైన్ల నిర్మాణాలను అనుసంధానం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థలను కల్పించే దిశలో అధికారులు పని చేయాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రంక్‌లైన్లను నిర్మించి వాటిని అనుసంధానం చేయాలన్నారు. జలమండలి పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, డీజీఎం రాజ్‌గోపాల్, మేనేజర్ వాహిని తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన కమిషనర్ – సర్క్యులర్ జారీ

అన్ని విభాగాల అధికారులపై కమిషనర్ అసహనం

బడంగ్‌పేట, నవంబర్ 20 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా కాంట్రాక్టర్ల వ్యవహారం ఉందని కమిషనర్ సరస్వతి అసహనం వ్యక్తం చేశారు. కార్యాలయంలో సంబంధం లేని వ్యక్తులు రికార్డులు తీసుకపోతే ప్రజల్లో చులకన ఏర్పడుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు సంబంధించిన అధికారులపై ప్రజలలో నమ్మకం పోతుందన్నారు. బుధవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో అధికారుల అలసత్వంతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం అనే కథనానికి కమిషనర్ తీవ్రంగా స్పందించారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్లకు ఇంత అలుసు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృత్తం అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న అన్ని విభాగాలకు కమిషనర్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ సర్క్యులర్ అన్ని విభాగాలకు వర్తిస్తుందన్నారు.

OFFICE OF THE BADANGPET MUNICIPAL CORPORATION
RANGA REDDY DISTRICT

Cir.No.C1/[illegible]/BMC/2024-A Date: 20.11.2024

CIRCULAR

Sub: Badangpet Municipal Corporation – Establishment – Adverse News published in Telangana Daily News Paper – Certain Instructions Issued – Reg.

Ref: News item published in Namasthe Telangana Daily Paper on 20.11.2024.

000

An adverse news item was published in Namasthe Telangana News paper on 20.11.2024 under that option "అధికారుల అలసత్వంతో కాంట్రక్టర్ల ఇష్టా రాజ్యం" and also contractors sitting in the official chairs they themselves preparing MBs and also circulating to the concerned sections. This act of contactors has caused embarrassing situation to the under signed and damage to the corporation in the eyes of public which is not tolerable.

Therefore all the section heads are hereby directed not to repeat such type of activities hence forth they should circulate the files through office staff only. Any deviation to the above instructions will be viewed seriously and stern action will be initiated against the concerned.

Commissioner,
Badangpet Municipal Corporation

To,
All the concerned,

అవార్డులు అందుకుంటున్న ఆర్టీసీ హయత్‌నగర్ డిపో-1 ఉద్యోగులు

హయత్‌నగర్ డిపో-1కు అవార్డుల పంట

హయత్‌నగర్: హైదరాబాద్ రీజినల్ స్థాయిలో హయత్‌నగర్ డిపో-1కు అవార్డులు దక్కాయని హయత్‌నగర్ డిపో-1 మేనేజర్ జలగం విజయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ డిపోలో జరిగిన హైదరాబాద్ రీజినల్ ఉత్తమ ఉద్యోగుల అభినందలో హయత్‌నగర్ డిపో-1కు చెందిన నలుగురు ఉద్యోగులకు త్రైమాసిక ప్రగతి చక్ర అవార్డులు వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇందన పొదుపు విభాగంలో డ్రైవర్ యాదయ్య, సర్వీసు కంటే అత్యధిక ఆదాయం సంపాదించినందుకు కండక్టర్లు నాగుర్వాలి, సురేందర్, సైదాచారికి రీజినల్ మేనేజర్ వరప్రసాద్ నగదు పురస్కారం, శాలువా, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఏం చేశారని విజయోత్సవ సభలు

నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ

సమావేశంలో మాట్లాడుతున్న మురుకుంట్ల అరవిందశర్మ

ఆర్కేపురం, నవంబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం 11నెలల్లో ఏం సాధించిందని విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ ప్రశ్నించారు. బుధవారం ఆర్కేపురం డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 11నెలల్లో ఒక్క హామీ కూడా అమలు చేయలేదని దమ్ముంటే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అబద్దాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఫార్మా పేరుతో రైతులపై అక్రమ కేసులు పెడుతున్నందుకు చేస్తున్నారా, రైతు రుణమాఫీ ఎగ్గొట్టినందుకా, పింఛన్లు పెంచుతామని చెప్పి తప్పినందుకా, లంగచర్లలో ప్రజలను అవస్థలు పెడుతున్నందుకా విజయోత్సవ సభలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పాలనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టడం మాని హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, జై శ్రీమన్నారాయణ, వెంకటేష్‌గౌడ్, రమేష్ కురుమ, కంచర్ల శేఖర్, జగన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

సైదాబాద్, నవంబర్ 20 : మలక్‌పేట నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఆయ శాఖల అధికారులు కృషిచేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. బుధవారం తన కార్యాలయంలో జీహెచ్ ఎంసీ, జలమండలి, విద్యుత్, పారిశుద్ధ్య శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, పారిశుద్ధ్య శాఖల అధికారులతోపాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక సమారాధన

హయత్‌నగర్, నవంబర్ 20 : హయత్‌నగర్ డివిజన్‌లోని శారదానగర్‌లో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో కార్తీక సమారాధన వనభోజన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం అందరూ కలిసి వనభోజన సమారాధన జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఫోరం సభ్యులు ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు వీఆర్‌కె హనుమంతరావు, కార్యదర్శి సీహెచ్ హరిప్రసాద్, ఫౌండర్ సభ్యులు కె.జగన్నాథరావు, కాలనీ సెక్రటరీ కేవీఎన్‌రావు, డివిజన్ ఆసరా ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, సెక్రటరీ హరినాథ్‌బాబు, ఆలయ కమిటీ సభ్యులు సీవీ సుబ్బారావు, బీజీవీ ప్రసాద్, డాక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



కార్తీక వనభోజనోత్సవంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

మలక్‌పేట నియోజకవర్గంలో 48 శాతం సర్వే పూర్తి

మలక్‌పేట, నవంబర్ 20 : సౌత్‌జోన్ సర్కిల్-6 పరిధిలోని మలక్‌పేట నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వే 48 శాతం పూర్తయిందని డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 492 ఎన్యూమరేషన్ బ్లాక్‌లు, 69,800 ఇండ్లు ఉండగా, ఇప్పటివరకు 33 975(48%) ఇండ్ల సర్వే పూర్తయిందని ఆయన తెలిపారు. ఈ సర్వేలో 492 మంది ఎన్యూమరేటర్లు, 49 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారని ఆయన అన్నారు. పదిమందికి ఒక సూపర్‌వైజర్ చొప్పున 49 మందిని వేయటం జరిగిందని జయంత్ తెలిపారు.

మైనింగ్ క్వారీ పనులు పరిశీలన

క్వాలిని తిలకిస్తున్న సురేంద్ర మోహన్, విష్ణువర్ధన్‌రెడ్డిలు

కందుకూరు, నవంబర్ 20 : రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్ పరిధిలోని మైనింగ్ క్వారీలను బుధవారం మైనింగ్ ప్రిన్సిపల్ కార్యదర్శి సురేంద్రమోహన్, టీజీ ఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డిలు పరిశీలించారు. గతంలో మీర్‌ఖాన్‌పేట్ సర్వే నంబర్ 112లో మైనింగ్ క్వారీలకు 55 ఎకరాలు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణలో ఆ సర్వే నంబరులోని మొత్తం విస్తీర్ణాన్ని టీజీ ఐఐసీకి కేటాయించింది. అందులో భాగంగా నిబంధనల ప్రకారం తవ్వకాలు ఏమైనా చేపట్టారా తదితర పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వారీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వకాలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఇబ్రహింపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, జిల్లా అధికారులు తహసీల్దారు గోపాల్ ఉన్నారు.



ఘనంగా శ్రీ విశాలాక్షి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం

కార్తీకమాసం సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గా దేవి దేవాలయంలో బుధవారం శ్రీ విశాలాక్షి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం ఆలయంలో గణపతిపూజ, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ కార్యక్రమానికి హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైర్మన్ పోచబోయిన గణేష్ యాదవ్, అర్చకులు బాలమురళి శర్మ, కాలనీవాసులు యాదగిరి, హన్మంతరావు, రమేష్, రవి, మురళి, అశోక్, రమణమూర్తి, అజయ్, లక్ష్మయ్య, కేశవులు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు. -మన్సూరాబాద్, నవంబర్ 20

23న ఉపాధ్యాయుల ధర్నా

శామీర్‌పేట, నవంబర్ 20: ఈనెల 20న తలపెట్టిన ధర్నాను 23కు వాయిదా వేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు వెంకటేశ్వర్లు, జయసింహారెడ్డి, విఠల్, రాజ్‌కుమార్, బ్రహ్మచారి బుధవారం ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉపాధ్యాయ బదిలీల్లో జరిగిన అవకతవకలపై ఈనెల 20న తల పెట్టిన ధర్నాను ఈ నెల 23కు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. రేపు స్పౌజ్‌కు సంబంధించిన అవకతవకలపై కోర్టు ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ధర్నాను వాయిదా వేయాలని డీఈవో సంఘాల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని గమనించి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దిడ్డి వెంకటేష్ మృతి

దిడ్డి వెంకటేష్ (ఫైల్)

సైదాబాద్, నవంబర్ 20: బీఆర్ఎస్ పార్టీ యాకత్‌పురా నియోజకవర్గ సీనియర్ నాయకులు దిడ్డి వెంకటేష్ అకాల మరణం చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

చలో ఢిల్లీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

రవీంద్రభారతి : ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి.పి.సి.సి.ఎస్సీ డి పార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తి ప్పారపు సంపత్ అన్నారు. మనువాదుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించాలని, ప్రధా ని మోదీ పాలనలో దళితులపై దాడులను అరికట్టాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో చలో ఢిల్లీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. సంపత్ మా ట్లాడుతూ.. టి.పి.సి.సి. ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ ప్రీతం నాయకత్వంలో అందరూ కలిసి రావాలని కోరారు. కా ర్యక్రమంలో జీడి రవితేజ పాల్గొన్నారు.

ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తాం

మల్కాజిగిరి, నవంబర్ 20: జనసాంద్రతకు తగిన విధంగా ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రాముయాదవ్, జ్ఞానేశ్వర్, ప్రదీప్, యాకుబ్ రెడ్డి, ఇంతియాజ్, నాని, యాదగిరి, వాసు, నాగేష్, ఈశ్వర్, సులోచన, ప్రద్మ, మల్లిక, ఫయాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలు కల్పించాలి

మెహిదీపట్నం: మౌలిక సౌకర్యాల కల్పన, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకి, హకీంపేట్‌లో ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవాలి

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో చైర్మన్ మధుసూదన్ రెడ్డి

బడంగ్‌పేట, నవంబర్ 20 : విద్యార్థులు చిన్నతనం నుంచి పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ 57వ వారోత్సవాల ముగింపు కార్యక్రమం బడంగ్‌పేటలో బుధవారం నిర్వహించారు. గ్రంథాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన వారికి గ్రంథాలయ జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్‌తో కలిసి చైర్మన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకొని జ్ఞానాన్ని సంపాదించి సమాజానికి అందించాలన్నారు. సమాజంలో మార్పు పుస్తకాల ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. పాఠకుల అభిప్రాయాలకు అనుగుణంగా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయాలలో చదువుకున్న వారు చాలా గొప్ప స్థాయిలో ఉన్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం ఉద్యోగులు యాదయ్య, సత్యనారాయణ, జైహింద్, శరత్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు

గ్రౌండ్‌లో సమస్యలు లేకుండా చూడాలి

అధికారులను ఆదేశించిన మేయర్ చిగిరింత పారిజాత

బడంగ్‌పేట, నవంబర్ 20 : తెలంగాణ ఉద్యమనేత స్వర్గీయ సిరిపురం యాదయ్య మున్సిపల్ గ్రౌండ్‌లో బుధవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ సరస్వతి, కార్పొరేటర్లు సూర్య గంటి అర్జున్, పెద్ద బావి సుదర్శన్‌రెడ్డి, డీఈ రాజు, ఏఈ వినిల్ గౌడ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి తదితరులు మార్నింగ్ వాక్ చేశారు. జాతీయ క్రీడా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రామకృష్ణను సత్కరించారు. ఈ సందర్భంగా అతడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేదల పిల్లలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం నమస్తే తెలంగాణ పత్రికలో ప్రచురితం అయిన కథనం చదవి గ్రౌండ్‌లో ఉన్న సమస్యలు తెలుసుకోవాలని రావడం జరిగిందని మేయర్ అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రౌండ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రౌండ్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరికి సూచించారు. గ్రౌండ్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, రాకేష్, వాకర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమనేత స్వర్గీయ నిరిపురం యాదయ్య మున్సిపల్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో మాట్లాడుతున్న మేయర్ పారిజాత

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

నింబోలి అడ్డ ఎన్సీ సంక్షేమ బాలికల కళాశాల వసతిగృహంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

మలక్‌పేట, నవంబర్ 20: గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగపరుచుకొని కావాల్సిన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. విద్య ద్వారానే బహుజన జాతుల అభివృద్ధి సాధ్యమన్నారు. సోషలిస్టు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నింబోలి అడ్డ ఎన్సీ సంక్షేమ బాలికల కళాశాల వసతిగృహంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్య వికాసాన్ని పెంపొందిస్తుందని, వికాసం ఉజ్జ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందన్నారు.విద్యార్థులకు కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసిన సోషలిస్టు విద్యార్థి సంఘం అధ్యక్షుడు నక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఏర్పుల శివలింగం లు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ భూపాల్, ఓయూ నాయకులు జిల్లా వెంకటేష్, పోలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నర్సింహ, సోషలిస్టు విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జంతు శంకర్, ఎల్.రవి, మంద విజయ్, కొమ్ము వివేక్, ఒగ్గు వినయ్, విప్లవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వరికొయ్యలను కాల్చవద్దు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20: వరి పంటను కోసిన తర్వాత వరి కొయ్యకాళ్లను కాల్చటం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని మండల వ్యవసాయాధికారి ఎం .ఏ.బాసిత్ రైతులకు సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని రైతు వేదికలో పర్యావరణ పరిరక్షణపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వరికొయ్యకాళ్లను కాల్చటం వల్ల భూమి పోషకాలకునష్టం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రైతులు పాల్గొన్నారు.

ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

మల్కాజిగిరి, నవంబర్ 20: హోట ల్, బేకరీలపై ఫుడ్‌సేఫ్టీ అధికారుల బుధవారం తనిఖీలు చేసి కేసులు నమోదు చేసిన సంఘటన మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరిగింది. అధికారుల కథనం ప్రకారం.. ఆనంద్‌బాగ్‌లోని మురుగన్ హోటల్, కాకతీయనగర్‌లోని తిరుమల బేకరీల్లో గ్రేటర్ మున్సిపల్ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనఖీలు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, నవంబర్ 20 : సామనగర్, గ్రీన్‌హిల్స్, విజయపురి, మోర్, కల్వంచ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం ఈ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు.

సామనగర్ ఫీడర్ పరిధిలో

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు దేఖ్‌ముఖ్ కాలనీ,ఇన్‌ఫర్‌మేషన్ కాలనీ, కమలానగర్, సామనగర్, శాంతినగర్ ఫేస్-2 పరిసర ప్రాంతాలు.

గ్రీన్‌హిల్స్ ఫీడర్ పరిధిలో..

ఉదయం 11:30 నుంచి సాయంత్రం 4:30 వరకు బంగారనగర్, క్రిష్ణానగర్, అల్కాపురి కమ్యూనిటీహాల్, చిత్రలేఖ పుట్ కాలనీ, ద్వారకానగర్, గ్రీన్‌హిల్స్ కాలనీ, హరిపురి కాలనీ, జనప్రియ గార్డెన్, ఖిల్లామైసమ్మ, మార్గదర్శి కాలనీ, మోర్, ఎన్టీఆర్‌నగర్ 50 యాడ్స్, ఎన్టీఆర్‌నగర్ దర్గా, హనుమాన్ టెంపుల్, ఆర్కేపురం, మహిళా మండలి, సాగర్ హిల్స్, సరోజినీనగర్, టెలిఫోన్ కాలనీ, సిరినగర్, వాటర్ ట్యాంక్, వాసవీ కాలనీ పరిసర ప్రాంతాలు.

విజయపురి ఫీడర్ పరిధిలో

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఈస్ట్‌మారుతినగర్, గౌడ్స్ కాలనీ, లక్ష్మీనగర్, లెజెండ్ అపార్ట్‌మెంట్స్, ఎస్‌బీఐ కాలనీ రోడ్డు నెం.1, మార్గదర్శి కాలనీ, న్యూ ఇందిరానగర్, న్యూ నాగోల్, ఓమ్ని హాస్పిటల్, ఆర్కేపురం, ఎస్‌బీఐ కాలనీ, టెలిఫోన్ కాలనీ, అష్టలక్ష్మి, విజయపురి కాలనీ పరిసర ప్రాంతాలు.

మోర్ ఫీడర్ పరిధిలో..

ద్వారకానగర్, గ్రీన్‌హిల్స్ కాలనీ, మార్గదర్శి కాలనీ పరిసర ప్రాంతాలు.

కల్వంచ ఫీడర్ పరిధిలో

మధ్యాహ్నం 2 నుంచి స